Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
29-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక:47

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సంక్రాంతిలోపే భూ భారతి!


నిబంధనల రూపకల్పనలో సీసీఎల్ఏ

పోర్టల్ డ్యాష్‌బోర్డుకు మూడు రకాల ప్రతిపాదనలు

ధరణిలో 11 మాడ్యూల్స్.. భూభారతిలో ఆరే

11 కాలమ్స్‌తో అందుబాటులోకి పహాణీ సీఎం ఆమోదం, గవర్నర్ నోటిఫైతో వెంటనే అమల్లోకి

హైదరాబాద్: ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్‌ను ప్రభుత్వం సంక్రాంతిలోపే అందుబాటులోకి తేచ్చే అవకాశాలున్నట్లు సమాచారం. భూభారతికి సంబంధించి సీసీఎల్ఏ మూడు రకాల ప్రతిపాదనలు రూపొందించింది.




మిగతా 2లో

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు


ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు.





8లో

## సాహో నితీశ్..

బాక్సింగ్ డే టెస్టులో

తెలుగు కుర్రాడి వీరోచిత శతకం

సూపర్ సెంచరీతో విజృంభణ

మెల్‌బోర్న్ టెస్టులో తెలుగు క్రికెటర్ సత్తా

సుందర్‌తో కలిసి రికార్డు భాగస్వామ్యం

8వ స్థానంలో వచ్చి శతకం బాదిన నితీశ్

అండగా నిలిచిన వాషింగ్టన్ సుందర్

భారత్‌కు తప్పిన ఫాలోఆన్ గండం

తొలి ఇన్నింగ్స్‌లో 358/9

ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న టెస్టులో తెలుగు క్రికెటర్ నితీశ్‌కుమార్‌రెడ్డి మీసం మెలేశాడు. కంగారూల బౌలింగ్ ధాటికి సహచర బ్యాటర్లు విఫలమైన వేళ తన దమ్మేంటో క్రికెట్ ప్రపంచానికి చూపెడుతూ సాహసోపేత సెంచరీతో కదంతొక్కాడు. వాషింగ్టన్ సుందర్ జతగా ఆసీస్ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి బయటపడేశాడు. వేలాది మంది అభిమానుల సమక్షంలో సూపర్ షాట్లతో అలరిస్తూ కెరీర్‌లో తొలి సెంచరీతో తన కలను సాకారం చేసుకున్నాడు. టెయిలెండర్లతో కలిసి చారిత్రక ఇన్నింగ్స్‌తో మరుపురాని ఆటతీరుతో అందరి మన్ననలు పొందాడు. ఈ క్రమంలో సుందర్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో పాటు పిన్న వయసులో ఆసీస్ గడ్డపై సెంచరీ కొట్టిన క్రికెటర్‌గా నిలిచిన నితీశ్ 'ఇక తగ్గేదేలే' అంటూ గర్జించాడు. ఈ తెలుగు క్రికెటర్ వీరోచిత సెంచరీని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో ప్రశంసించారు. భవిష్యత్తు కెప్టెన్ అని కితాబిస్తూ కుటుంబ సభ్యులను అభినందించారు..



## మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు

కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో

8లో



## ఫార్ములా ఈ-రేసు కేసు

కెటిఆర్‌కు ఇడి నోటీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు.

2లో



## విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలి

సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి

కూటమి ఎన్నికల హామీలు అమలు చేయడం లేదు

మాజీమంత్రి బొత్స

## వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి



8లో

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా?

గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు పరామర్శ

దాడి గురించి ఆరా తీసిన పవన్ కళ్యాణ్

**కడప,(క్రైమ్ మిర్రర్):** అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగగా హెచ్చరించారు. ఇది కూటమి ప్రభుత్వం..

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి

యువతకు హరీష్ రావు పిలుపు

మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు






# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు





(మొదటి పేజీ తరువాయి)

ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## కొత్త ఏడాదిలో మరింత

# దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం‘ అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈఃుఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.‘హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్దం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి‘ అని రంగనాథ్ పేర్కొన్నారు.‘27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

## ఫార్ములా ఈ-రేసు కేసు

సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

## విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలి

విశాఖపట్నం,డిసెంబర్28(ఆర్ఎన్ఎ): విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపు భారం ప్రజలపై వేయొద్దని చెప్పారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా..కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతోందని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జనవరి 3వ తేదీన నిరసన చేయాలని ముందు నిర్ణయం తీసుకున్నామని.. కానీ, విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ఈ కార్యక్రమాన్ని జనవరి 29వ తేదీకు వాయిదా వేశామని తెలిపారు. తెచ్చిన అప్పులను కూటమి సర్కార్ ఏమి చేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. సూపర్-6 హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. అలాగే సినీ ప్రముఖులపై బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిను, ఇప్పుడూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు సినిమా ప్రముఖులు వెళ్లి కలిశారని చెప్పారు. సినిమా రంగం వాళ్లు అవకాశ వాదులని ప్రజలు అనుకుంటున్నారని విమర్శించారు. సినిమాల బెనిఫిట్ షోలు కావాలని తాను చెప్పను..వద్దని చెప్పను.. ఏ నిర్ణయాన్ని కూడా తాను చెప్పనని బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రశ్నిస్తానని చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఇప్పుడు ప్రభుత్వ తప్పులను ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు సార్లు తనను కలిశారని.. పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూడా గతంలో తనను కలిశారని చెప్పారు.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్టర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా ని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ. 1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ. 1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ. 1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

(మొదటి పేజీ తరువాయి)

వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయలేరు. మీ అహంకారం ఎలా అణచివేయాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం‘ అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ‘గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబును అమానుషంగా కొట్టారు. అధికారులపై దాడి చేయడం వైకాపాకు కొత్త కాదు. ఆధిపత్యం, అహంకారంతో అధికారులపై దాడులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో చూపిస్తాం. పులివెందుల నియోజకవర్గంలో ఓ రైతు కుటుంబం ఆత్మహత్యపై పవన్ స్పందించారు. ఆ ఘటన బాధాకరమని.. దీనిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం రైతు తన భూమి మ్యుటేషన్ పెట్టుకున్నారని.. ఎలాంటి పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించి దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇదిలాఉండగా, పవన్‌ని చూసేందుకు అక్కడికి వచ్చిన పలువురు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన సీరియస్‌గా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ’ఓజీ.. ఓజీ.. ఓజీ’ అంటూ స్లోగన్లు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహానికి గురయ్యారు. ‘ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి‘ అంటూ తన అసహనాన్ని తెలియజేశారు. పవన్‌కల్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నారు. వరుస మీటింగ్స్, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు, దర్శక – నిర్మాతలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే పట్టాలెక్కించిన సినిమాలను పూర్తిచేస్తున్నారు. తన తదుపరి చిత్రాలు ’ఓజీ’, ’హరిహర వీరమల్లు’ షూట్స్‌లో వీలు కుదిరినప్పుడు పాల్గొంటున్నారు. సుజీత్ దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రమే ’ఓజీ’. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది.

# సంక్రాంతిలోపే భూ భారతి!

ఒకటి.. భూభారతి ప్రధాన శీర్షికగా సీఎం చిత్రం, రాష్ట్ర ప్రభుత్వ లోగోతో కీలక అంశాలన్నీ కనిపించేలా చేయడం.. మరొకటి.. సీఎం, డిప్యూటీ సీఎం చిత్రాలను జోడించి కీలక అంశాలన్నీ తొలి పేజీలో కనిపించేలా చేయడం.. ఇంకొకటి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులువుగా తెలుసుకునేలా, ఎక్కువ మంది పరిశీలించే అంశాలన్నీ ఒకే చోట కనిపించేలా చేయడం! ఇలా మొత్తమ్మీద ప్రాథమికంగా మూడు రకాల ప్రతిపాదనలను రూపొందించారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌లో 33 మాడ్యుల్స్ ఉండగా భూభారతిలో వాటిని ఆరుకు కుదించారు. 11 కాలమ్స్‌తో కొత్తగా భూభారతిలో పహణీని పునరుద్ధరించడంతో ఈ వివరాలు కూడా పోర్టల్ ద్వారా తెలుసుకునేలా డిజైన్ చేస్తున్నారు. తొలుత నమూనా అంశాలతో పోర్టల్ డిజైన్‌లు చేస్తున్నారు. ఆపరేషనల్ గైడ్‌లైన్స్ వచ్చాక పూర్తి స్థాయి పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందుకోసం రెవెన్యూ శాఖ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీసీఎల్ఏ, ఎన్ఐసీ నేతృత్వంలో అధికారులు ప్రతి అంశాన్ని రైతుల కోణంలో పరిశీలించి డిజిటల్ ప్లాట్‌ఫాం ఎలా ఉండాలనేదానిపై కసరత్తు చేస్తున్నారు. తొలి పేజీలో ఏయే అంశాలు కనిపించాలి? ప్రజలకు సులువుగా, యూజర్‌ఫ్రెండ్లీగా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మూడు రకాల ప్రతిపాదనలు సీసీఎల్ఏ సిద్ధం చేసింది. వీటిని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి పంపనుంది. సీఎం ఆమోదం పొందిన వెంటనే ఆచరణలోకి తీసుకురానున్నారు. గవర్నర్ నోటిఫై చేసిన వెంటనే భూభారతి-2024 అమల్లోకి రానుంది. ఈ ప్రక్రియ అంతా సంక్రాంతి లోపే ముగించేసి అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూభారతి చట్టంపై ఇప్పటికే ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చట్టం అమల్లోనూ లోటుపాట్లు, విమర్శలకు తావులేకుండా ఉండేలా నిబంధనల రూపకల్పన చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సీసీఎల్ఏ అధికారులు అంశాల వారీగా మార్గదర్శకాలపై దృష్టిసారించారు. గ్రామ స్థాయి రెవెన్యూ సిబ్బంది జాబ్‌చార్ట్‌తోపాటు, భూభారతి-2024 చట్టం అమలుకు సంబంధించి కీలక అంశాల విషయంలో నిబంధనల రూపకల్పనలో అధికారులు తలమునకలై ఉన్నారు.జనవరి మొదటి వారంలోపు గవర్నర్ నోటిఫై చేసే అవకాశం ఉందని భావిస్తున్న సీసీఎల్ఏ అధికారులు.. ఈలోపు ఆపరేషనల్ గైడ్‌లైన్స్ రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారసత్వ బదిలీ కాకుండా మిగిలిన భూలావాదేవీల విషయంలో, సాగులో ఉండి హక్కు పత్రాలు లేని సుమారు 10 లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులకు హక్కు పత్రాలు ఎలా ఇవ్వాలి? 1971కి ముందు పాస్‌పుస్తకాలు ఉండి, 2020 ధరణిలో పాస్‌పుస్తకాలు రాని వారికి భూ భారతి చట్టంలో పాస్‌పుస్తకాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇలాంటి సమస్యలపై న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ఉండేలా నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. లావోని పట్టా, 38-ఈ సర్టిఫికెట్, 13-బి సర్టిఫికేట్, ఓఆర్సీ, సేల్ సర్టిఫికెట్ ద్వారా హక్కులు పొంది ఉన్న వారు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి ఇలాంటి వారికి పాస్‌పుస్తకాలు ఇచ్చేలా భూభారతి చట్టంలో అవకాశం కల్పిస్తున్నందున మార్గదర్శకాల్లో స్పష్టత ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 9.24 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి పాస్‌పుస్తకాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

# నాన్నకు ప్రేమతో..
# హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్)



వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.



## బొకేల బదులు..పుస్తకాలు ఇవ్వండి
### బుక్ఫెయిర్ సందర్శించిన గవర్నర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్లు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.


## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ
### 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఈ మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## ఎసిబి వలలో సర్వేయర్
### లంచం తీసుకుంటుండగా పట్టివేత

**భద్రాద్రికొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెంకట్ కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్ ఏసీబీ ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.

## తెలంగాణ నేతల సిఫార్సులకు నో
### ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఇవో



**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోంది.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు.

## ప్రతి పని విశ్వకర్మలతోనే
# ముడిపడి ఉంది
### తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
### అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ రాష్ట్రంలో 25లక్షల జనాభా కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు



నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ. 10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెట్టిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ బలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.



### ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం
# దుర్వినియోగం
#### కెటిఆర్‌కు ఈడి నోటీసులపై ఎంపి రఘునందన్ రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్మును దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోదీ, బోడి అని నోరు పారేసుకునే టప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈ-కార్ కేసులో కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ-కార్ రేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘన కింద ఈడీ, ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసులో ప్రమేయం ఉన్న కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసింది.

## బడుగుల గళం పీజేఆర్
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్28(ఆర్ఎన్ఎ): పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



## బిసిలపై మొసలి కన్నీరు ఆపండి
### లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
### ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన మొసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లను పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు
#### తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్

**నాగార్జునసాగర్ (క్రైమ్ మిర్రర్):** నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ ఆధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడ్డుకోవడం పరిపాటి అయ్యిందని.. 13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది.

# మన్మోహన్‌ను భారతరత్నతో గౌరవించాలి
### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకు సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా



మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

ఎడిటోరియల్



# కేడర్‌ను కాపాడుకునే యత్నం

ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘోరంగా పరాజయం పాలయ్యాక ఇప్పుడు మళ్లీ తమదే అధికారం అంటూ..ఆ పార్టీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వానికి కాలంచెల్లిందని విమర్శలుచేస్తున్నారు. ఆరునెలల్లోనే ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టుకుందని, అన్నిరంగాల్లోనూ విఫలంఅయ్యిందని విమర్శలుచేస్తోంది. జనవరి నుంచి నియోజకవర్గాల బాట పట్టాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించుకున్నారు. దీనికి తగ్గట్టుగానే కేడర్, లీడర్‌లను సమాయత్తం చేసేందుకు అదిగో ఎన్నికలు అన్నట్టు ప్రచారం చేస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఉంది. దీనిపై జేపీసీ స్టడీ చేస్తోంది. అది వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ఆమోదం పొందుతుంది. అది అమోదం పొంది అమల్లోకి వస్తే మాత్రం 2027లోనే ఎన్నికలు వస్తాయని వైసీపీ చెబుతోంది. అధినేత నుంచి గల్లీ లీడర్ వరకు అంతా అదే ప్రచారం చేస్తున్నారు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా చాలా మంది వైసీపీ నేతలు తేరుకోలేక పోతున్నారు. అలాంటి తీర్పు ఎలా ఇచ్చారనే మధనపడుతున్నారు. మరికొందరు కూటమి పార్టీల్లో ఏదో పార్టీలో చేరిపోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఆ పని చేశారు కూడా. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్ఛార్జ్‌లు లేకపోవడంతో ఎవరితో నడవాలో తెలియని పరిస్థితిలో కేడర్ ఉంది. ఇలాంటి స్థితిని హ్యాండిల్ చేయలేకుంటే పార్టీకి భారీగా డ్యామేజ్ తప్పదని గ్రహించిన వైసీపీ ఇదిగో ఎన్నికలు అంటూ ప్రచారం చేస్తోంది. ఒక వేళ 2027లో ఎన్నికలు జరిగితే ఇంకా మూడేళ్లే నాలుగేళ్లే ఉందని నేతలంతా జనంలో ఉంటారని వైసీపీ ఎ÷-లాన్. కేడర్‌లో కూడా ఉత్సాహం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలతో దేశ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఆ పార్టీ ఐదేళ్లు తిరిగే సరికి 11 స్థానాలకు పరిమితం అయింది. ఈ షాక్‌లో ఉన్న కేడర్‌ను, పక్క పార్టీల వైపు చూస్తున్న లీడర్‌ను తమతో ఉంచుకునేందుకు ఎన్నికల పాట అందుకుంది. జమిలీ ఎన్నికలు 2027లోనే వస్తాయని అప్పటి కూటమిపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటుందని నూరి పోస్తోంది. దీన్నే జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పగ్గాలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోంది. మరోవైపు పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతోంది. అమరావతిని పట్టాలు ఎక్కిస్తోంది. హామీల అమలు విషయంలో మాత్రం కాస్త తడబాటు ఉంది. దీన్నే వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకుంటోంది . ప్రజల్లో వ్యతిరేకత మరింతగా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలోనే రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సరిగా జరగడం లేదని ధర్నాలు చేపట్టింది. విద్యుత్ ఛార్జీలపై కూడా నిరసనలు చేసేందుకు సిద్ధమైంది. ఇలా వివిధ సమస్యలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే... గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నగదు బదిలీ పథకాలను గుర్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ఆపేసిందన్న ప్రచారానికి తెరతీసింది. అందుకే అప్పట్లో జగన్ ఉండి ఉంటే అనే ప్రచారం తీసుకొచ్చింది. అది పెద్దగా వర్కౌట్ కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తే పార్టీ మారే వారి ఆలోచన కూడా మార్చవచ్చని చెబుతున్నారు.

కూటమి హౌస్‌ఫుల్ అయినందున వైసీపీ నుంచి దూకేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లు తగ్గుతారని ఎ÷-లాన్. ఇలా నలువైపులా ఆలోచించిన వైసీపీ 2027లోనే ఎన్నికలు రాబోతున్నాయని కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రచారం ఎంపీలు, కింది స్థాయి నాయకులు మాత్రమే చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా అధ్యక్షుడు జగన్ అందుకున్నారు. పులివెందులలో పర్యటించిన జగన్ 2027లో ఎన్నికలు వస్తాయని వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేయలేదని హామీలు ఇచ్చిన ఇప్పుడు ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న చంద్రబాబు సర్కారుకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన కడప నేతలు, కార్పొరేటర్ల, కీలక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా, రాష్ట్ర రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కష్టాలు శాశ్వతం కావని.. పార్టీని అంటిపెట్టుకున్న వాళ్లకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని జగన్ అన్నారు. ఇలాంటి టైంలో వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని నేతలకు సూచించారు. దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేశామని అన్నారు. కేవలం అబద్దాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో కూర్చున్నా మన్నారు జగన్. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని గత ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం పని తీరును పోల్చి చూస్తారని అన్నారు.

# దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి !

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్దిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగిస్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చు..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ

ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది,




బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# హిమాచాల్, కాశ్మీర్‌లపై మందుదుప్పటి

హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారిపై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాటకులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయాయి. నీటి సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్‌లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3 డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్‌లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంపు అయిన పహాల్గామ్‌లో మైనస్ 8.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది.

# మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు

అదర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధువులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళాకు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచనాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు.అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభమేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించనున్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారులు, ఉద్యోగులు మొహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్ట్రేట్లు, ముగ్గురు నాయబ్ తహసీల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సందర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌకర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించనున్నారు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

# ప్రజలకు విజ్ఞప్తి / న్యూసెన్స్ చేసేవారిక పోలీస్ వారి హెచ్చరిక

**నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు...-మామిళ్ళ శ్రీధర్ రెడ్డి, DSP కోదాడ**



**కోదాడ డిసెంబర్ 28 క్రైమ్ మిర్రర్:** పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్ధిక శుభాకాంక్షలు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా (ఒకసారి పాత వార్తలను చూడండి) అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము .ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, ట్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము.అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని, ప్రజల రక్షణ కొరకు, పోలీసుల ఆధ్వర్యంలో అదనపు సిబ్బంద నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని, ప్రజల రక్షణ కొరకు, పోలీసుల ఆధ్వర్యంలో అదనపు సిబ్బందితో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదన్నారు. ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి. అంతే కాకుండా ఎవరైనా ఇటువంటి కార్యక్రమాల పేరుతో, టికెట్లు/ఎంట్రీ ఫీజుల రూపంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.డి జె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ, వృద్ధులకు, పేషంట్లకు, గర్భవతులకు, పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేసే వారిపై కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వాహనాలను/ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకొనబడును.కావున పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి.



## రిటైర్మెంట్ కార్మికుల కొరకై నూతన వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

**మందమర్రి టౌన్ డిసెంబర్ 28 క్రైమ్ మిర్రర్:** సింగరేణి సంస్థలో పనిచేసి మెడికల్ అన్ఫిట్ కార్మికుల సమస్యలను రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరించు కొనుటకై మందమర్రిలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.దీనికి అధ్యక్షులుగా వాసాల శంకర్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు నా యొక్క బాధ్యతను నిర్వహిస్తూ కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.సింగరేణిలో 2021 తరువాత రిటైర్డ్ అయిన కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ ద్వారా చెల్లించవలసిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు.రిటైర్డ్ కార్మికులకు ఉండడానికి ఇల్లు లేక కనీసం భూమి కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని వారికి కాలి క్వటర్లను కేటాయించాలని లేదా 250 గజాల జాగాను ఇవ్వాలని తెలిపారు.డిప్యూటీ సీఎం హామీ ప్రకారం మెడికల్ బిల్ 5 లక్షల నుండి 10 లక్షలు వెంటనే పెంచాలని కోరారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో లోపాలు లేకుండా పూర్తి చేస్తున్నాం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి లోపాలు లేకుండా నిబద్ధతో సర్వే పూర్తి చేస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్‌లోని హిమాయత్‌సాగర్‌లో జరుగుతున్న ఇందదిరమ్మ ఇండ్ల సర్వే రీ వెరిఫికేషన్‌ను ఆయన పరిశీంచారు. ధరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్వయంగా సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె.శివకుమార్, వార్డు ఆఫీసర్ శ్రీశైలం, బిల్ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


**మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి**

**జిల్లాస్థాయి పోటీల్లో మొదటిస్థానంలో నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి హరినాథ్‌రెడ్డి.**



**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం క్రీడా పోటీలో(ట్రైతలాన్) రంగారెడ్డి జిల్లా ఉత్తమ క్రీడాపోటీల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థి హరినాథ్రెడ్డి రన్నింగ్ రేస్‌లో 600, 100 మీటర్స్, లాంగ్ జంప్‌లో జిల్లాస్థాయి పోటీల్లో మొదటి బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి విద్యార్థిని అభినందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి క్రీడా పోటీలకు కావాల్సిన క్రీడా సామాగ్రిని బహుకరించడం జరిగిందన్నారు. ఈ నెల 30వ తేదీన రాష్ట్రస్థాయి పోటతీల్లో హరినాథ్‌రెడ్డి పాల్గొంటారన్నారు. అందులో కూడా ఉత్తమ ప్రతిభకనబరిచి సత్తాచాటాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభకనబచిరి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రావణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ మిథిలా నగర్ కాలనీ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ గురుస్వామి 16వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో 25వ సంవత్సర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విచ్చేసి పూజలో పాల్గొనడం జరిగింది. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ స్వామి ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల పద్మ అంజయ్య, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు ముడవత్ దీపులాల్ చౌహన్, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, మీర్ పేట్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జల్లెల లక్ష్మయ్య యాదవ్, మేకల యాదగిరి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, శ్రీశ్రీశ్రీ నవీన్ పిల్లై గురు స్వామి, కిరణ్ రాజ్ గురుస్వామి, అయ్యప్పస్వామి దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మందమర్రి క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేత:సజ్జు టీమ్

**మందమర్రి టౌన్ డిసెంబర్ 28 క్రైమ్ మిర్రర్:** మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ వేదికగా నిర్వహించిన మందమర్రి ప్రీమియర్ లీగ్ శనివారం రోజున ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఫైనల్లో సజ్జు లెవెన్ వర్సెస్ తేజ 11 జట్లు తలపడగా 14 ఓవర్ల మ్యాచ్లో తేజా టీం మొదటగా బ్యాటింగ్ చేసి 99 పరుగులు చేయగా , 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సజ్జు టీం 13.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. ఈ మ్యాచ్ లొ సజ్జు టీం క్రీడాకారుడు పచ్చమట్ల శ్రీకాంత్ 50 పరుగులు సాధించి జట్టును విజేతగా నిలిపాడు. ఈ యొక్క టోర్నీకి పిండి సాగర్ ఉత్తమ క్రీడాకారుడిగా నిలిచాడు. సింగరేణి మైదానంలో నిర్వహించిన ఈ యొక్క క్రికెట్ టోర్నీకి మందమరి సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రథమ , ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా చెడు అలవాట్లకు , మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. అంతేకాకుండా క్రీడలు దేహ దారుఢ్యానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఇరుజట్లకు అభినందనలు తెలిపారు. ఈ విజేత కార్యక్రమంలో ఇరుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



## వందశాతం ఇంటింటి చెత్తను సేకరించాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**







గండిపేట్(క్రైం మిర్రర్): వందశాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ భారతీనగర్, 20వ డివిజన్‌లోని కాళీకానగర్, 21వ డివిజన్‌లోని డాన్ బాస్కో నగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు, చెత్త సేకరణ కార్మికులకు అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా ఇంట్లోని చెత్తను ఇంటి వద్దకు వచ్చే ఆటో కార్మికులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సుభాష్, శ్రీధర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావన కలిగి ఉండాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు భక్తిభావన కలిగి ఉండాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు శనివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ సన్నిదానంలో ఇరుముళ్ల పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ప్రత్యేకంగా ఇరుముళ్లను కట్టుకోని శబరిమలై యాత్రకు బయలుదేరారు. యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని చేసిన పడి పూజా కార్యక్రమంలో పూజలు చేపట్టారు. 18వ పడి గురు స్వాములు నరహరి స్వామి, వేణు గోపాల్ గురుస్వాములతో పాటు జగదీష్ గురుస్వామి, మల్లేష్ గురుస్వామి, మహేష్ గురుస్వామి, సన్నిదానం స్వాములు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా నిర్వహించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ :** ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా నాణ్యతతో,పక్కాగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పారిశుధ్యం,త్రాగునీరు,ఇంటి పన్నుల వసూళ్లు,సి.సి.చార్జీలు,ట్రాక్టర్ నెలవారీ వాయిదాల చెల్లింపులు,కంపోస్టు ఎరువుల తయారు,భవన నిర్మాణాల అనుమతులు,ఇందిరమ్మ ఇండ్ల సర్వే,వనమహోత్సవం,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం,మహిళా శక్తి,తదితర అంశాలపై ఎంపిడిఒలు,ఎంపీఒలు,మిషన్ భగీరథ ఇంజనీర్లు,గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుందని,జనవరి 3వ తేది లోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సర్వే తీరును పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో 2,38,682 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని,ఇప్పటివరకు 1,39,194 సర్వే జరిగిందని,62 శాతం మేర సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని,మురికి కాల్వల్లో చెత్తతో నీరు రోడ్లపైకి రాకుండా శుభ్ర పరచాలని తెలిపారు.దోమల వ్యాప్తి నివారణకై దోమల మందు పిచికారి చేయాలనీ,గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేపట్టాలని,గత సంవత్సరంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు.మిషన్ భగీరథ నీటి సరఫరా ఏమైనా లీకేజి ఉంటే ముందుగా పైప్ లైన్ లీకేజీల పనులను చేయాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిపన్ను వసూళ్లు చేయాలని వచ్చే జనవరి లోగా 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని తెలిపారు.సి.సి.చార్జీలు,ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు కిస్తీలు చెల్లించాలని అన్నారు.ఇంటింటి చెత్త సేకరణ ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయాలని,అట్టి ఎరువును అవసరం మేరకు వినియోగించుకొని,మిగతాది విక్రయించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు,లే అవుట్ అనుమతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వాలని,45 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని,వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.వణమహోత్సవం కార్యక్రమం క్రింద బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసి,విత్తనాలు నాటాలని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలని,లేబర్ మొబైలైజేషన్ చేయాలని,వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు.మహిళా శక్తి కార్యక్రమం క్రింద బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి క్రింద ఋణాలు మంజూరు చేయడం,తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని తెలిపారు.మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని, అన్నారు.తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనలను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు వాటరింగ్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్,శ్రీనివాస్ రెడ్డి,జడ్పీ సీఈవో చందర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,మిషన్ భగీరథ,గృహ నిర్మాణం,ఎంపిడిఒలు,ఎంపీఒలు,గ్రామీణాభివృద్ధి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల స్నేహభావాం అభినందనీయం

## రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్

## రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన పాఠశాలల మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం





**గండిపేట్(క్రైం మిర్రర్):** చిన్నారులను ఆట, పాటలతో కూడిన ప్రదర్శనల పట్ల ఆకర్శితులను చేస్తూ వారిలో చదువుపై ఆసక్తి కల్పించేలా ప్రోత్సహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్ సూచించారు. రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తమ తమ పాఠశాలల మధ్య పోటీతత్వం పోకడలను పక్కన పెట్టి మండల స్థాయి క్రీడా పోటీలను ఉమ్మడిగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. శనివారం రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్కాట్స్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను ఆయన ముఖ్య అతిదిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మొదటి సారి ప్రైవేట్ పాఠశాలలు ఉమ్మడిగా కలిసి మండలస్థాయి క్రీడా పోటతీలను నిర్వహించడం చూస్తున్నానన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహకులు తమ పాఠశాలల్లోని ఇతర పాఠశాలతో పోటీ పడుతూ స్నేహభావాలు కలిగి ఉండడం చాలా తక్కువగా గమనిస్తుంటామన్నారు. కానీ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అన్ని పాఠశాలలను ఏకతాటిపై క్రీడా పోటీలను సన్నద్ధం చేయడం ఇతర ప్రాంతాల పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇక యాంత్రీకంగా మారిన మనిషి జీవితంలో సెల్‌ఫోన్, టీవీలు భాగంగా మారిపోయాయని, ఆ ఫలితంగా విద్యార్థులపై చేడు ప్రభావాలను చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎంత గరాభం చేసినా సెల్‌ఫోన్‌లు మాత్రం ఇవ్వవద్దని ఆయన సూచించారు. అలాగే ఇంట్లో పిల్లలు చదువుకునే సమయంలో టీవీలు పెట్టి మీరు చూస్తూంటే వారు కూడా ఆ టీవీలకు అలవాటు పడిచదువుపై శ్రద్ధను కోల్పొయే ప్రమాదాలు అధికంగా ఉంటాయన్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులకు పోటీలు నిర్వహించడం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పోటా, పోటీగా చిన్నారులు ప్రదర్శనలు ఇవ్వడం తల్లిదండ్రులతో పాటు నిర్వహకులకు ఆనందం పంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్‌కుమార్, కోశాధికారి ఎస్.ఆర్.రజినీకాంత్, క్రీడా, సంస్కృతిక కార్యదర్శులు వేణుగోపాల్, బోయ లక్ష్మణ్, డాక్టర్ సంజీవ, యాదగిరి, రాంబాబు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.





# కాటేదాన్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గడం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్‌లోగల అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల పూజలో భాగంగా మహాపడి పూజ ఘనంగా జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజలను జరిపించి తనను కూడా పూజల్లో భాగస్వామ్యం చేసినందుకు సేవా సమితి కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ పూజల్లో నర్సిరెడ్డి గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, రమేష్ గురుస్వామి, కొండల్ గురుస్వామి, రవికుమార్ గురుస్వామి, సేవా సమితి సన్నిదానం స్వాములు, భక్తులు అ్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేటలోని మహాత్మా గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం(రెమినిసెన్స్%-%2024) శనివారం నిర్వహించాఉ. ఈ సందర్భంగా కళాశాల వివిధ సాంకేతిక విద్యా విభాగాలలో పట్టభద్రులై జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలలో, కర్మాగారాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు రాణిస్తున్న పలువురు పూర్వ విద్యార్థులను ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. వారు కళాశాలను సందర్శించి అధ్యాపకులతో, విభాగాధిపతులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రగతికి సంబంధించిన విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వారు కళాశాల సాధించిన పురోగతిని తెలుసుకోని సంతోషించారు. కళాశాల యాజమాన్యం తమ పూర్వ విద్యార్థుల అభివృద్ధి తెలుసుకోని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, రెమినిసెన్స్ కన్వీనర్ డాక్టర్ ఆర్.వి.ఎస్.ఎం.రామకృష్ణా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ అండ్ ఎక్స్సైజ్ స్టేషన్ పరిధిలో 171 కేసులు నమోదు

**గండిపేట్(క్రైం మిర్రర్):** శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు 171 కేసులు వివిధ నేరాలలో నమోదు చేయడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ దేవేందర్‌రావు తెలిపారు. వీటిలో సుంకం చెల్లించని మద్యం(ఎన్‌డిపిఎల్) కేసులు 21, గంజాయి, నార్కోటిక్(ఎన్‌డిపిఎస్) డ్రగ్ కేసులు 37 ముఖ్యమైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో 114 వ్యక్తులపై కేసులు నమోదు చేశామన్నారు. ఎన్‌డిపిఎల్, ఎన్‌డిపిఎస్ వంటి వాటిల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్, సుంకం చెల్లించని మద్యాన్ని వాడితే కఠిన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వారు డిసెంబర్ 31న ఈవెంట్స్ చేసుకునే ఫంక్షన్‌హాల్స్, కన్వెన్షన్స్, ఫామ్ హౌజ్‌లు, రిసార్ట్స్, కమ్యూనిటీ క్లబ్ లలో నిర్వహించే వేడుకలకు ఎక్సైజ్ శాఖ నుంచి లిక్కర్ ఈవెంట్ పర్మిట్ తీసుకోవాలన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

**గండిపేట్(క్రైం మిర్రర్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ అన్నారు. సోసైటీ ఫర్ సైబర్ సోసైటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ రూల్స్, వైలేషన్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన ఆయన మాట్లాడుతూ వాహనాదారులు ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తు సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్, ఆర్ఐ గణేష్, ఏఎస్సై రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ మృతి పట్ల సంతాపం తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 28 :** దేశ మాజీ ప్రదాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పారిశుద్ధ్య కార్మికుల సంతాపం తెలియజేశారు. శనివారం నాడు దౌల్తాబాద్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పారిశుద్ధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె శంకర్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక తత్వవేత్త అని పొగిడారు. ఆయన హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సిద్దించిదని అన్నారు. పనికి ఆహార పథకాన్ని కూడా మన్మోహన్ సింగ్ యే ప్రవేశ పెట్టాడని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర పోచయ్య, మండల ఉపాధ్యక్షుడు లింగ పురం ముత్యం, కార్య దర్శి ఎల్లకొండ వెంకటయ్య, యాదయ్య, లక్ష్మి, రేణుక, పోచయ్య, బాలమని, కిష్టయ్య, నర్సింలు, పోచయ్య, లక్మన్ తదితరులు పాల్గొన్నారు.




# స్టార్ సిమెంట్‌లో అల్ట్రాటెక్ పెట్టుబడులు

## 8.69 శాతం వాటా కొనుగోలు

## డీల్ విలువ రూ. 851 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ దిగ్గజం అల్ట్రాటెక్ సిమెంట్ తాజాగా స్టార్ సిమెంట్‌లో మైనారిటీ వాటా కొనుగోలు చేస్తోంది. ప్రమోటర్ల నుంచి మొత్తం 8.69 శాతం వాటా సొంతం చేసుకోనున్నట్లు అల్ట్రాటెక్ పేర్కొంది. ఇందుకు రూ. 851 కోట్లు వెచ్చించనుంది. దక్షిణాది కంపెనీ ఇండియా సిమెంట్స్‌లో ఇటీవలే ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ అల్ట్రాటెక్ నియంత్రిత వాటాను సొంతం చేసుకుంది. మరోవైపు అదానీ గ్రూప్ సైతం ఇతర సంస్థల కొనుగోళ్లు, సొంత ప్లాంట్ల ఏర్పాటుతో సిమెంట్ రంగంలో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే.

**పోటా పోటీగా..**

అటు అల్ట్రాటెక్, ఇటు అదానీ గ్రూప్ దిగ్గజం అంబుజా సిమెంట్స్ ఇతర సంస్థల కొనుగోళ్లు, సొంత ప్లాంట్ల ఏర్పాటు ద్వారా సామర్థ్య విస్తరణను చేపడుతున్నాయి. లక్ష్యాలకు అనుగుణంగా చిన్న సిమెంట్ కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయి. వెరసి గత రెండేళ్లలో ఇండియా సిమెంట్స్, కేశోరామ్ సిమెంట్ బిజినెస్, ఆర్‌ఏకేడబ్ల్యూసీటీని సొతం చేసుకుంది. ఇదేవిధంగా సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా ఇండస్ట్రీస్‌సహా ఇటీవలే ఓరియంట్ సిమెంట్‌ను అంబుజా సొంతం చేసుకుంది. తద్వారా 2024లో అదానీ సిమెంట్ సామర్థ్యం 100 ఎంటీపీఏకు చేరింది. కంపెనీ రెండేళ్ల క్రితం హెూల్సిమ్ నుంచి 70 ఎంటీపీఏ సామర్థ్యాలను కొనుగోలు చేయడం ద్వారా సిమెంట్ రంగంలోకి ప్రవేశించింది. మరోపక్క 156.66 ఎంటీపీఏ సామర్థ్యంతో అల్ట్రాటెక్ మార్కెట్ లీడర్‌గా నిలుస్తోంది. ఆధిపత్యాన్ని నిలుపుకునే బాటలో 2027కల్లా 200 ఎంటీపీఏ లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

**బ్లాక్ డీల్ ద్వారా**

ఎన్ఎస్ఈ బ్లాక్ డీల్ గణాంకాల ప్రకారం అల్ట్రాటెక్ సిమెంట్ 3.36 కోట్లకుపైగా స్టార్ సిమెంట్ షేర్లను కొనుగోలు చేసింది. షేరుకి రూ. 227.7 సగటు ధరలో వీటిని సొంతం చేసుకుంది. వీటి విలువ రూ. 766 కోట్లుకాగా.. 8.32 శాతం వాటాకు సమానం.

**స్టార్ సామర్థ్యమిలా..**

మేఘాలయ సంస్థ స్టార్ సిమెంట్ 7.7 ఎంటీపీఏ స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది. షేరుకి రూ. 235 మించకుండా స్టార్ సిమెంట్‌లో 8.69 శాతం వాటాకు సమానమైన 3.7 కోట్ల షేర్ల కొనుగోలుకి బోర్డు అనుమతించినట్లు అల్ట్రాటెక్ వెల్లడించింది. వెరసి రూ. 851 కోట్లవరకూ ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలియజేసింది. దీంతో స్టార్ సిమెంట్ ప్రమోటర్ గ్రూప్‌లోని రాజేంద్ర చమారియా, ఆయన కుటుంబీకుల వాటాలను సొంతం చేసుకుంది. అయితే ఇతర ప్రమోటర్లు(సెంచరీ ప్లై) వాటాలను ఆఫర్ చేయలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. స్టార్ సిమెంట్‌లో ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ వాటా 66.47 శాతంగా ఉంది.




# చిన్నషేర్లు.. పెద్ద లాభాలు

### 2024లో అత్యధిక లాభాలు పంచిన స్మాల్ స్టాక్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: చిన్న షేర్లు పెద్ద లాభాలు పంచాయి. ప్రస్తుత సంవత్సరంలో దేశీయ ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టినవారికి అత్యధిక రాబడిని పంచాయి. దేశ ఆర్థిక వ్యవస్థపై నమ్మకం ఉండటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి పెట్టుబడులు పెట్టడంతో సూచీలు రికార్డు స్థాయికి ఎగబాకాయి. బ్లూచిప్ సంస్థలతోపాటు చిన్న, చితక సంస్థల షేర్లు కదంతొక్కాయి. ఈ నెల 23 వరకు బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఏకంగా 12,144.15 పాయింట్లు లేదా 28.45 శాతం లాభపడింది. అలాగే మిడ్‌క్యాప్ ఇండెక్స్ కూడా 9,435.09 పాయింట్లు లేదా 25.61 శాతం ఎగబాకింది. కానీ, 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 6,299.91 పాయింట్లు లేదా 8.72 శాతం మాత్రమే పెరిగింది. ఈ నెల 12 ముగిసేనాటికి బీఎస్ఈ స్మాల్‌క్యాప్ చారిత్రక గరిష్ఠ స్థాయి 57,827.69కి చేరుకోగా, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 49,701.15కి చేరుకున్నది. ప్రాంతీయంగా ఉండే ఇన్వెస్టర్లు ఎక్కువశాతం చిన్న స్థాయి స్టాక్‌లను కొనుగోలు చేస్తుంటారు, అలాగే విదేశీ పెట్టుబడిదారులు బ్లూచిప్ సంస్థలు లేదా అతిపెద్ద సంస్థల్లో తమ పెట్టుబడులు పెడుతుంటారు. మిడ్‌క్యాప్ ఇండెక్స్ సరాసరి బ్లూచిప్ సంస్థల్లో ఐదోవంతుని, స్మాల్‌క్యాప్ సంస్థలు పదో వంతు కలిగివుండనున్నాయి. వచ్చే ఏడాదిలోనే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఇదే తరహాలో లాభాలు పంచే అవకాశాలున్నాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. 'స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు మెరుగైన ప్రదర్శనగావించాయి. ఈ రంగాలు అత్యధిక వృద్ధి నమోదు చేసుకోవడం, అనుకూల మార్గదర్శకాలు, పెట్టుబడిదారులు ఆసక్తి చూపారు. రియల్ ఎస్టేట్, మౌలికం, హెల్త్‌కేర్, రెన్యూవబుల్ ఎనర్జీ రంగ షేర్లు భారీగా పుంజుకున్నాయి.


## స్పెషల్ ఫోటో షేర్ చేసిన మస్క్ - నెట్టింట్లో వైరల్





ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈఓ.. 'ఇలాన్ మస్క్' క్రిస్మస్ సందర్భంగా ఓ ప్రత్యేకమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. నెట్టింట్లో వైరల్ అవుతున్న ఈ ఫోటో చూసిన నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఒజెంపిక్ శాంటా అంటూ శాంటా డ్రెస్‌తో.. క్రిస్మస్ చెట్టు ముందు నిలబడిన ఫోటోను మస్క్ షేర్ చేశారు. ఇందులో పెద్ద గడ్డం, నడుముపై చేతులు పెట్టుకున్న మస్క్‌ను చూడవచ్చు. ఇలాన్ మస్క్ శాంటా వేషధారణలో కనిపించడం ఇదే మొదటి సారి కాదు. ఎందుకంటే తన చిన్న తనం నుంచే శాంటా దుస్తులు ధరించిన ఫోటోలు కూడా ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇది ఎలా ప్రారంభమైంది.. ఎలా వెళుతోంది అంటూ మస్క్ మరో ట్వీట్ చేశారు. మేరీ క్రిస్మస్.. వండర్‌ఫుల్ న్యూ ఇయర్ అంటూ కూడా ట్వీట్ చేశారు.

## రూపాయి భారీ పతనం.. రికార్డు కనిష్టం నమోదు



డాలరుతో రూపాయి మారక విలువ శుక్రవారం అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. దాదాపు రెండేళ్ల జీవితకాల ఇంట్రాడే కనిష్ట స్థాయికి పడిపోయి రూ. 85.80కి చేరుకుంది. తర్వాత సెంట్రల్ బ్యాంక్ గట్టి ప్రయత్నాలతో కొంత మేర పుంజుకుని రికార్డు స్థాయికి 23 పైసలు దిగువన 85.50 (తాత్కాలిక) వద్ద స్థిరపడింది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. రిజర్వ్ బ్యాంక్ స్వల్పకాలిక ఫార్వర్డ్ కాంట్రాక్ట్‌లలో డాలర్ చెల్లింపులను కొనసాగించడం డాలరు కొరతను పెంచింది. దీంతో నెలాఖరు చెల్లింపుల కోసం దిగుమతిదారుల నుంచి డాలరుకు డిమాండ్ పెరిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో బలమైన సెంటిమెంట్ ఉన్నప్పటికీ, విదేశీ నిధుల నిరంతర ప్రవాహం, పెరుగుతున్న ముడి చమురు ధరల కారణంగా రూపాయి పతనమైనట్లు దిగుమతిదారులు చెబుతున్నారు. ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ వద్ద రూ. 85.31 వద్ద బలహీనంగా ప్రారంభమైన రూపాయి 53 పైసలు పడిపోయి ఇంట్రాడేలో కనిష్ట స్థాయి రూ. 85.80కి పడిపోయింది. చివరకు డాలరుతో పోలిస్తే రూ. 85.50 (తాత్కాలిక) వద్ద సెషన్‌ను ముగించింది. దాని మునుపటి ముగింపు స్థాయి రూ. 85.27 నుండి 23 పైసలు నష్టపోయింది. గత రెండు వారాల్లో రూపాయి దాదాపు ప్రతిరోజూ కొత్త కనిష్ట స్థాయిలను తాకుతోంది. గత రెండు సెషన్లలో 13 పైసలు క్షీణించిన తర్వాత గురువారం డాలర్‌తో పోలిస్తే 12 పైసలు పతనమై 85.27 వద్దకు చేరుకుంది. రూపాయి అంతకుముందు 2023 ఫిబ్రవరి 2న 68 పైసలు పతనమైంది.

## ఆర్బీఐ కొత్త రూల్.. యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్




యూపీఐ చెల్లింపులకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ శుభవార్త చెప్పింది. కస్టమర్లకు మరింత సౌలభ్యాన్ని అందించడానికి థర్డ్-పార్టీ యూపీఐ యాప్‌ల ద్వారా ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ వ్యాలెట్లలోని సొమ్ముతో చెల్లింపులు చేసే అవకాశం కల్పించింది. ఇప్పటి వరకూ పీపీఐ సంస్థకు చెందిన యూపీఐ యాప్ ద్వారా మాత్రమే ఈ తరహా పేమెంట్లకు అవకాశం ఉండేది. ఆర్బీఐ తాజా నిర్ణయంతో ఇకపై వ్యాలెట్ హోల్డర్‌లు యూపీఐ చెల్లింపులు చేయడానికి పీపీఐ వ్యాలెట్ జారీచేసే సంస్థలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. యూపీఐని ఉపయోగించి వ్యాలెట్ ద్వారా లావాదేవీలు చేయడానికి థర్డ్ పార్టీ యాప్‌లను ఉపయోగించవచ్చు. ఈ మేరకు ఓ నోటిఫికేషన్‌లో ఆర్బీఐ పేర్కొంది. పీపీఐలు అనేవి అందులో జమైన సొమ్ముతో వస్తువులు, సేవల కొనుగోలు, ఆర్థిక సేవల నిర్వహణ, చెల్లింపులు మొదలైన వాటిని సులభతరం చేసే సాధనాలు. పీపీఐలను బ్యాంకులు, నాన్-బ్యాంకులు జారీ చేయవచ్చు. ఆర్బీఐ నుండి అనుమతి పొందిన తర్వాత బ్యాంకులు పీపీఐలను జారీ చేస్తాయి.

# స్విగ్గీ హవా.. హైదరాబాద్‌లో రికార్డ్ డెలివరీలు



ఫుడ్ డెలివరీ సంస్థగా మొదలైన 'స్విగ్గీ' నేడు పండ్లు, కూరగాయలు మొదలైన వాటిని డెలివరీ చేస్తోంది. అత్యధిక డెలివరీలతో రికార్డ్ బ్రేక్ చేసి.. అర్ధరాత్రి వరకు కూడా కస్టమర్లను సేవలను అందిస్తూనే ఉంది. హైదరాబాద్‌లో వేగవంతమైన డెలివరీలు చేస్తూ అందరికీ అందుబాటులో ఉంది. జూన్ 2021లో ప్రారంభమైన స్విగ్గీ.. రోజువారీ అవసరాలు, బొమ్మలు, బ్యూటీకి సంబంధించిన వస్తువులు, అలంకరణ సామాగ్రి, పండుగల సమయంలో కావాల్సిన వస్తువులను కూడా డెలివరీ చేస్తోంది. కేవలం 10 నిమిషాల్లో డెలివరీ (%ఖీుర ఐవశ్రీఱవతీఎ%) చేస్తున్న వాటిలో పాలు, టమోటా, ఉల్లిపాయలు, కొత్తిమీర, మిరపకాయలు, కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్ వంటివి ఉన్నాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సీఈఓ 'అమితేష్ ఝా' అన్నారు. హైదరాబాద్ (%ఎఎవతీఖుఝఎ%)లో 1.8 కిమీ దూరాన్ని కేవలం 96 సెకన్లలో చేరుకొని డెలివరీ చేసిన ఘనత స్విగ్గీ సొంతం. అంతే కాకుండా.. నగరంలో 2024లో 2 కోట్ల చిప్స్ ప్యాకెట్లను డెలివరీ చేసింది. పాల కోసం 19 లక్షలకు పైగా ఆర్డర్‌లను పొందింది. బ్రెడ్, గుడ్ల కోసం రూ. 1.54 కోట్ల విలువైన ఆర్డర్‌లకు స్వీకరించింది. లోదుస్తుల కోసం 18,000 కంటే ఎక్కువ ఆర్డర్‌లు, కండోమ్‌ల కోసం దాదాపు 2 లక్షల ఆర్డర్‌లను స్విగ్గీ స్వీకరించింది. 2024లో 25,00,000 మ్యాగీ ప్యాకెట్లను ఆర్డర్ చేసింది. ప్రజలు ఆర్డర్ చేసిన మ్యాగీ ప్యాకెట్‌లను ఒకదానిపై ఒకటి పేర్చితే ఎవరెస్ట్ పర్వతం కంటే దాదాపు 25 కిలోమీటర్ల ఎత్తు అవుతుందని సమాచారం. మొత్తం మీదీ అదీ.. ఇదీ అని తేడా లేకుండా ప్రజలకు అవసరమైన వస్తువులను డెలివరీ చేసి అందరికీ అందుబాటులో ఉంది.

# సాహో నితీశ్..

## బాక్సింగ్ డే టెస్టులో తెలుగు కుర్రాడి వీరోచిత శతకం



## లంక చేజేతులా..

### తొలి టీ20లో కివీస్ ఉత్కంఠ విజయం

బే ఓవల్ (మౌంట్ మొంగనుయ్): న్యూజిలాండ్‌తో శనివారం ఉత్కంఠగా జరిగిన తొలి టీ20లో గెలవాల్సిన మ్యాచ్‌లో లంకేయులు చేజేతులా ఓటమి పాలయ్యారు. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు 120/0గా ఉన్న లంక.. ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలి ఓటమిని కొని తెచ్చుకుంది. ఓపెనర్ల శతాధిక భాగస్వామ్యంతో మెరిసినా ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లంతా అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 164/8 వద్దే ఆగిపోయి 8 పరుగుల తేడాతో ఓడింది.ఫలితంగా పథుమ్ నిస్సంక (60 బంతుల్లో 90, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), కుశాల్ మెండిస్ (36 బంతుల్లో 46, 6 ఫో ర్లు, 1 సిక్స్) పోరాటం వృథా అయింది. కివీస్ పేసర్ జేకబ్ డఫ్ఫీ (3/12), మ్యాట్ హెన్రీ (2/28) లంక బ్యాటర్లను కట్టడి చేశా రు. అంతకుముందు డారిల్ మిచెల్ (62), మైఖేల్ బ్రాస్‌వెల్ (59) మెరవడంతో న్యూజిలాండ్.. నిర్ణీత ఓవర్లలో 172/8 స్కోరు సాధించింది.

## 25 లక్షల నజరానా

న్యూఢిల్లీ: మెల్‌బోర్న్ టెస్టులో మెరుపులు మెరిపించిన యువ క్రికెటర్ నితీశ్‌కుమార్‌రెడ్డికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) అదిరిపోయే నజరానా ప్రకటించింది. ఆసీస్‌పై అద్భుత ప్రదర్శన కనబరుస్తూ టెస్టుల్లో తొలి సెంచరీ ఖాతాలో వేసుకున్న నితీశ్‌కు రూ.25లక్షల నగదు ప్రోత్సాహం ప్రకటించింది. టీమ్‌ఇండియా తరఫున అద్భుత ప్రదర్శన కనబరిచిన నితీశ్‌కు ఏసీఏ అధ్యక్షుడు కేసినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. మరోవైపు ఆసీస్‌ను దీటుగా ఎదుర్కొంటూ నితీశ్ చారిత్రక ఇన్నింగ్స్ ఆడాడంటూ క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు.





మెల్‌బోర్న్: తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (176 బంతుల్లో 105 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్) వీరోచిత శతకంతో బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఫాలోఆన్ గండాన్ని తప్పించుకోవడమే గాక మ్యాచ్‌పై పట్టు సాధించే ఆశలనూ మెరుగుపరుచుకుంది. నితీశ్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (162 బంతుల్లో 50, 1 ఫోర్) చరిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కించడమే గాక కంగారూల ఆధిక్యాన్ని గణనీయంగా తగ్గించారు. ఈ ఇద్దరి పోరాటంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 116 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన ఇంకా 116 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీశ్‌కు అండగా సిరాజ్ (2 నాటౌట్) క్రీజులో ఉన్నాడు.

**చరిత్రాత్మక పోరాటం**

ఆస్ట్రేలియాతో టెస్టులు అంటే ఈడెన్ గార్డెన్‌లో లక్ష్మణ్, ద్రావిడ్ రికార్డు భాగస్వామ్యం.. కంగారూల గడ్డపై సచిన్, కోహ్లీ శతక గర్జన.. గబ్బాలో రిషభ్ పంత్ మెరుపులు.. గత రెండు పర్యటనలలో పుజారా డిఫెన్స్ గుర్తొస్తాయి. వీటికేమాత్రం తీసిపోకుండా మెల్‌బోర్న్‌లో నితీశ్, సుందర్ చరిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఓవర్‌నైట్ స్కోరు 164/5తో మూడోరోజు ఆట ఆరంభించిన భారత్.. ఆరంభంలోనే రిషభ్ (28) వికెట్‌ను కోల్పోయింది. సిరీస్‌లో చెత్త ఆటతో విమర్శల పాలవుతున్న పంత్.. మళ్లీ ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. స్కోరుబోర్డుపై మరో 30 పరుగులు చేరగానే జడేజా (17) కూడా నిష్క్రమించాడు. ఈ క్రమంలో వాషింగ్టన్‌తో జతకలిసిన నితీశ్.. ఎంసీజీలో కంగారూలకు కొరకరాని కొయ్యగా మారాడు.

ఆసీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా నిలకడ ప్రదర్శించాడు. క్రీజులో నిలదొక్కుకునేదాకా షాట్ల జోలికి పోలేదు. లియాన్ బౌలింగ్‌లో లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన అతడు.. ఒక్కో పరుగును కూడగడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. మరో ఎండ్‌లో సుందర్ అతడికి పూర్తి సహకారం అందించాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా వారికి ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా జాగ్రత్తపడ్డారు. లంచ్ తర్వాత స్టార్క్ వేసిన ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన నితీశ్.. తన కెరీర్‌లో తొలి అర్ధ శతకాన్ని 80 బంతుల్లో పూర్తిచేశాడు. మార్ష్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు బాదిన అతడు.. లియాన్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి 90లలోకి వచ్చాడు. ఇదే ఓవర్లో సుందర్ 146 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు. కానీ డ్రింక్స్ విరామం తర్వాత అతడు.. లియాన్ బౌలింగ్‌లోనే స్లిప్స్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 127 పరుగుల 8వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

**శతకం ముంగిట టెన్షన్.. టెన్షన్**

సుందర్ నిష్క్రమించే సమయానికి నితీశ్ 97 పరుగుల వద్ద ఉండగా కమిన్స్ మరుసటి ఓవర్లో బుమ్రాను ఔట్ చేశాడు. దీంతో అందర్లోనూ టెన్షన్ మొదలైంది. సిరాజ్ క్రీజులో ఉండగా నితీశ్ నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్నాడు. కానీ సిరాజ్.. కమిన్స్ ఓవర్‌లో మూడు బంతులను కాపాడుకుని నితీశ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. బొలాండ్ వేసిన 115వ ఓవర్లో మూడో బంతిని మిడాన్ దిశగా బౌండరీ తరలించడంతో అతడి తొలి శతకం పూర్తయింది. అర్ధ శతకాన్ని పుష్ప ట్కస్టైల్ (తగ్గేదేలే)లో సెలబ్రేట్ చేసుకున్న ఈ గాజువాక కుర్రాడు.. సెంచరీని బాహుబలిలో ప్రభాస్ కత్తిమీద చేతిని పెట్టి ఠీవీగా కూర్చునే సీన్‌ను రిక్రియేట్ చేయడం అభిమానులను అలరించింది. నితీశ్ సెంచరీని ప్రత్యక్షంగా వీక్షించిన అతడి తండ్రి ముత్యాల రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు.

**ఆస్ట్రేలియా: 474 ఆలౌట్**

**భారత్:** 358/9 (నితీశ్ 105 నాటౌట్, వాషింగ్టన్ 50, బొలాండ్ 3/57, కమిన్స్ 3/86)



**1** ఆస్ట్రేలియాలో 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్ నితీశ్. గతంలో ఈ రికార్డు కుంబ్లే (87, 2008లో) పేరిట ఉంది.


**2** 8వ వికెట్‌కు ఆస్ట్రేలియాపై నితీశ్-సుందర్ నెలకొల్పిన భాగస్వామ్యం (127) రెండో అత్యుత్తమం. సచిన్-హర్భజన్ (129, 2008లో) ముందున్నారు.

**3** ఆసీస్ గడ్డపై శతకాలు చేసిన అతి పిన్న వయస్కులలో నితీశ్ మూడోవాడు. సచిన్ (18 ఏండ్ల 256 రోజులు), పంత్ (21 ఏండ్ల 92 రోజులు).. నితీశ్ (21 ఏండ్ల 216 రోజులు) కంటే ముందున్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

### రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

# తెలుగు భాషను కాపాడుకుందాం

- ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో

జస్టిస్ ఎన్వీరమణ పిలుపు



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** 'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది.

సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడించారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహిళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే

అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు. తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ మహాసభల ద్వారా కవులు, రచయితలకు ప్రోత్సాహం అందించాలని.. వారికి భాషాభివృద్ధి కోసం పని చేసేలా ప్రోత్సహించాలన్నారు. 'తెలుగువారి శక్తి... తెలుగువాడి నాడి వ్యాపించాలి.. నేను కోరుకునేది అదేనంటూ ముగించారు.

## తెలుగు రచయితల మహాసభలు గర్వకారణం

### అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారికి గర్వకారణమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం జరిగే ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం, ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందన్నారు. ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం అభినందనీయమని చెప్పారు. ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటూ.. నిర్వాహకులకు చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఏపీలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' వ్యవస్థను వినియోగం

### అమలు చేస్తున్న ఏలూరు జిల్లా పోలీసులు


### పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లక్ష సీసీ కెమెరాల అనుసంధానం

### డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడి

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఏపీలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' వ్యవస్థను వినియోగిస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమల రావు తెలిపారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా పోలీసులు ఈ స్మార్ట్ పోలీస్ ఏఐను అమలు చేస్తున్నారు. కేసు నమోదు నుంచి విచారణ వరకూ ఈ స్మార్ట్ పోలీస్ ఏఐ విచారణాధికారికి సహకరిస్తుంది. ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం విజయవాడ పోలీసులు 'ఏఐ వజ్రాస్త్రం' పేరిట ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నారు' అని డీజీపీ తెలిపారు. విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో 2025 మార్చి 31 నాటికి లక్ష సీసీ కెమెరాలు అనుసంధానిస్తామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే 25 వేలకుపైగా సీసీ కెమెరాలను నేర నియంత్రణకు వినియోగిస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ఈ ఏడాదిలో సైబర్ క్రైమ్‌కు సంబంధించి 916 కేసులు నమోదు కాగా.. సుమారు రూ.1,229 కోట్ల మేర నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టు అనేది లేదని.. అలాంటి కాల్స్‌ను ప్రజలు నమ్మొద్దన్నారు. కొత్తగా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ కేసుల వ్యవహారంలో 'ఈగల్' వ్యవస్థ ప్రజల్లోకి బలంగానే వెళ్తోంది. 10,380 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. 'డిప్యూటీ సీఎం భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ రావడంపై విచారణ చేస్తున్నాం. అది భద్రతాపరమైన లోటు కాదని భావిస్తున్నాం.

# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

- సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు
- గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు
- తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ







**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేందప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహారావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు.

1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

## పరకామణిలో వందకోట్ల కుంభకోణం

### డిజిపిని కలిసి విచారణ కోరిన బిజెపి బృందం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుమల పరకామణిలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని తితిదే బోర్డు సభ్యుడుభానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. రహస్య అర అమర్చి డబ్బులు తరలించారని చెప్పారు. భానుప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భాజపా ప్రతినిధుల బృందం ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావును కలిసింది. తిరుమల పరకామణి కేసు విషయంలో ఆయనకు నేతలు ఫిర్యాదు చేశారు. తితిదే పరకామణిలో విదేశీ డాలర్ల మాయం ఘటనపై విచారణ చేయాలని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు భానుప్రకాశ్‌రెడ్డి, పాతూరి నాగభూషణం నాలుగు పేజీల లేఖను డీజీపీకి అందజేశారు. సమగ్ర విచారణ జరపాలని కోరారు.తరలించిన మొత్తాన్ని వెనక్కి రప్పించాలని డీజీపీని

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 29-12-2024

# దక్కన్ శబరిపీఠంలో.. మిన్నంటిన అయ్యప్పస్వామి భక్తుల శరణుఘోషలు

## కేరళ రంజిత్ తాంత్రిచే శాస్త్రోక్తంగా మహామండల ఏకశిల పదునెట్టాంబడి పూజ.

## మెట్ల పూజ తిలకించడానికి వందలాదిగా తరలి వచ్చిన భక్తులు.

## భక్తపారవశ్యమైన కాటేదాన్ మణికంఠ హిల్స్ అయ్యప్ప ఆలయ పరిసరాలు,







**గండిపేట్(క్రైం మిర్రర్):** కాటేదాన్ కొంగనెల్లి కొండ స్వామియే శరణం అన్న భక్తుల శరణుఘోశలతో మిన్నంటింది. మణికంఠ హిల్స్ లోని దక్కన శబరిపీఠం భక్త జనసంద్రంగా మారింది. శబరిమల వెళ్లలేని భక్తులకు ఇక్కడే తన దర్శనమిచ్చాడు అక్కడి నిజరూపంతో ఆ అయ్యప్పస్వామి. దక్కన్ శబరిమలగా పేరుగాంచిన కాటేదాన్ అయ్యప్ప దేవాలయంలో ఆలయ అనవాయితీ పరంపరలో భాగంగా శుక్రవారం మహా మండల పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి,శ్రద్ధలతో కూడిన నిష్టతో చేపట్టారు. తెల్లవారు జామున 5.30 గంటలకు గణపతిహోమంతో మండల పూజ క్రతువు ప్రారంభం అయింది. అనంతరం శ్రీ అయ్యప్పస్వామివారికి నెయ్యాభిషేకాలు, బస్మాభిషేక పూజలను వందలాదిగా తరలి వచ్చిన దీక్షలో ఉన్న స్వాములతో పాటు సాధారణ భక్తులు జరిపించారు. ఆలంకార ప్రియుడైన శ్రీఅయ్యప్ప మూలవిరాట్ దేదీప్యమానంగా బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో అలకరించారు. దాంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు మణికంఠుని దర్శించడానికి బారులు తీరారు. సాయంత్రం ఆరు గంటల నుంచి మండల పూజలో ప్రధాన ఘటం అయిన ఏక శిల పదునెట్టాంబడి( పద్దెనిమిది మెట్లు ) పూజా మహోత్సవాన్ని సేవా సమితి ప్రతినిధులు, గురుస్వామి సంకూరి జయప్రకాష్ బృంధంచే శబరిమలలో జరిపే విధంగా శుక్రవారం రాత్రి దక్కన్ శబరిపీఠంలో వందలాది భక్తజనం స్వామియే శరణం అన్న వేడుకోలు నడుమ కేరళ నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించిన రంజిత్ తాంత్రీ స్వామి మండల మహాపడి పూజ నిర్వహించారు. మాలాధారణ చేసిన స్వాములతో పాటు సాధారణ భక్తులు పడిపూజ కనులా వీక్షించి స్వామియే శరణం అంటూ ఆ అయ్యప్పను వేడుకున్నారు. అనంతరం ఆలంకారప్రియుడిగా దర్శినమిచ్చిన స్వామి వారి మూలవిరాట్ దర్శింకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యలో రాముగౌడ్ బృంధం ఆలపించిన భజనగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, సారంగ రవి కుమార్, వెంకటేష్, నర్సిరెడ్డి, అంజి, అర్థం శ్రీనివాస్, సిరంగి బుచ్చయ్య, వివేక్, బస శ్రీనివాస్ నేత, సోమ శ్రీనివాస్, మాదవరెడ్డి, రంగ రవీందర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలలో భక్తులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 29 పెద్దపెల్లి జిల్లా :** ఆన్లైన్ గేమ్ పేరుతో మోసపోయిన ఒక గవెర్నమెంట్ ఉద్యోగి, తేది: 24-12-2024 రోజున, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి 1,36,96,290 రూపాయలు మోసపోయిను అని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి రాగా శ్రీ,,గౌరవ డిజి,,షికా గోయల్ మేడం ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ ఆదేశాల మేరకు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ శ్రీ, డి.ఎస్.పి యం.వెంకటరమణ మరియు శ్రీ ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని మంచిర్యాల బస్టాండ్ నందు పట్టుకొని విచారించగా మహమ్మద్ అబ్దుల్ నయీం, ఎస్ /ఓ . మహమ్మద్ అబ్దుల్ రహీం 30, వయస్సు: సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: ఎక్సైజు కానిస్టేబుల్ (ఆర్ /ఓ . . 3-5-69/1), ఇందిరా నగర్, మస్జిద్ కార్నర్,రామగుండం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణా రాష్ట్రం ఇతడు DAFABET App ద్వారా డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్న అని చెప్పి తనకు ఎక్కువ మొత్తం లో ప్రాఫిట్ వస్తాయని నమ్మించి తరచూ డబ్బులు వేయించుకొని వాటిని అతని అవసరాల కోసం వాడుకొన్నాడు. అంతే కాకుండా షేర్ మార్కెట్ లో కూడా డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు బాగా వస్తాయని చెప్పి, డబ్బులు తీసుకున్నాడు, అట్టి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ శ్రీ, డి.ఎస్.పి యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్, షేర్ మార్కెట్ ను నమ్మి మోసపోకూడదు మరియు సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు మరియు సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.

# దరువు అంజన్నకు ఘన సత్కారం



### విశ్వకర్మ హక్కుల సాధనకై ఉద్యమిస్తా..దరువు అంజన్న

### విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన దరువు అంజన్న మా జాతి రత్నం.. కౌలే జగన్నాతం

### విశ్వకర్మ సంఘాలన్నీ ఐక్యం కావాలి..మురళి, విశ్వనాధులు రమేష్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన ఘనత మా విశ్వకర్మ జాతిరత్నం దరువు అంజన్నకు దక్కుతుందని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారుడు దరువు అంజన్నను ఘనంగా సత్కరించరు, ఈ సందర్భంగా కౌలె జగన్నాథం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విశ్వకర్మల హక్కుల సాధనకై ఎన్ని పోరాటాలు చేసినా విశ్వకర్మ బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా విశ్వకర్మ జీవితాల్లో మార్పు రాలేదని వ్యక్తం చేశారు. సంఘ కోశాధికారి మురళి మాట్లాడుతూ ఈ కార్పోరేట్ ప్రపంచంలో విశ్వకర్మలు అణిచివేతకు గురయ్యారని ఇకనైనా వారి జీవితాల్లో మార్పు రావాలని కోరుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు విశ్వనాధుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మల మనుగడకై ముందుకు రావాలని కోరారు. ప్రజా ఉద్యమ కళాకారుడు దరువు అంజన్న మాట్లాడుతూ, 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విశ్వకర్మలకు చిల్లి గవ్వ కూడా దక్కలేదని, విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపించారని దుయ్యబట్టారు, ఇతర కులస్తులకు కుల సంఘ భవనాలు నిర్మించి ఉప్పల్ భగాయతులో విశ్వకర్మలకు మాత్రం భవనం నిర్మించలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిధులు కేటాయించి విశ్వకర్మలకు న్యాయం చేయాలని కోరారు. నేడు జరుగుతున్న పరిణామాలలో మార్పు రావాలంటే విశ్వకర్మ యువత ముందుకు వచ్చి పోరాడాలని విశ్వకర్మ యువకులకు పిలుపునిచ్చారు, మహాసభ మహిళా విభాగం నాయకురాలు మంజులా మాట్లాడుతూ నేటి ఉద్యమంలో మహిళల సైతం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జాతీయ నాయకులు, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## కోటగల్ల శివరామకృష్ణ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 28 :** సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన కోటగల్ల శివరామకృష్ణ కు ముషీరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు చైర్మన్ లయన్ డా ఆకుల రమేష్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. సంగారెడ్డి జిల్లాలో శివరామకృష్ణ సామాజిక సేవ కార్యక్రమాలకు గాను ఈ పురస్కారం దక్కింది. రామ కృష్ణ ఎమ్మార్పీఎస్ లో సంగారెడ్డి జిల్లా యువసేన కన్వీనర్ గా పని చేశారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక యువ నాయకుడిగా ప్రస్తుతం పనిచేస్తున్నాడు. సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేస్తూ జిల్లా లోని ప్రజలకు అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్ శివరామకృష్ణ కు అందజేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు మరియు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్ వాళ్ళు తనకు సోషల్ సర్వీస్ లో భాగంగా గౌరవ డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని రామ కృష్ణ తెలిపారు. తన జీవితంలో ఎంతో ముఖ్యమైనది అదేవిధంగా ఇకముందు మరింత ఉత్సాహంగా సామాజిక సేవలు చేస్తానని విలేకరులకు తెలిపారు.




# అనుమతి లేని ఫుట్‌వేర్ షాపు కూల్చివేత



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డుపై ఉన్న అనుమతి లేని ఫుట్‌వేర్ షాపును నల్లగొండ జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం ఉదయం జేసీబీ సహాయంతో, పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు. సర్వే నంబర్ 992లోని సుమారు 10 గుంటల భూమిపై గ్రామ కంఠం వివాదం నెలకొనగా, ఈ స్థలాన్ని తాను కొనుగోలు చేసిందని స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గతంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఫుట్‌వేర్ షాపుకు ట్రేడ్ లైసెన్స్ లేని కారణంగా, అక్టోబర్ 19 నుండి డిసెంబర్ 18 వరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ షాప్ యజమాని స్పందించలేదని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. రేకుల షెడ్డు నిర్మాణానికి కూడా అనుమతి లేకపోవడంతో శనివారం షాపు కూల్చివేత చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. టాస్క్‌ఫోర్స్ చర్యల్లో మున్సిపల్ కమిషనర్ ఎం.డి. యూసఫ్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, కోట కరుణాకర్, పి. నాగార్జున వంటి పోలీసు అధికారులు, ఫైర్ ఆఫీసర్ యాదగిరి, ఆర్అండ్‌బి ఏఈఇ రాంబాబు, టీపీఎస్ అంజయ్య పాల్గొన్నారు. రూ. 10లక్షలు నష్టపోయా.... షాప్ యజమాని రెహ్మాన్ సుమారు 5 గుంటల మేర స్థలంలో రేకుల షెడ్డు వేసుకుని వ్యాపారం చేస్తున్నానని ఒకేసారి కూల్చేయడంతో సుమారు 10 లక్షల రూపాయల విలువైన సామాగ్రి ధ్వంశమైందని నిర్వాహకుడు ఎంఎ. రెహ్మాన్ వాపోయాడు. విద్యుత్ సామాగ్రి ట్యూబ్ లైట్లు, బల్బులు, ఫ్యాన్స్, స్కానర్లు, చెప్పులు, బాట్లు, సాండిల్స్ ధ్వంసమయ్యాయని, జిఐ రేకులు పనికి రాకుండా పోయాయని బాధ వ్యక్తం చేశాడు. రాజకీయ నాయకుల ప్రతీకార రాజకీయాలలో తాను నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు.

# మోకిల గ్రామం లో కటింగ్ కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మోకిల పోలీసులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన మోకిల పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మోకిల గ్రామానికి చెందిన బిందుమారి సోదరుడు దీపక్ కుమార్ (23) 27న మోకిల ప్రధాన రహదారి పక్కన ఉన్న రాజా హెయిర్ కటింగ్ షాప్ వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. బంధువులు, చుట్టుపక్కల వారు వెతికినా దీపక్ కుమార్ కనిపించకపోవడంతో బిందుమారి పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.